జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 13 | ఫిబ్రవరి | 2026 ♦ పేజీలు : 5

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన చర్యలు

♦ కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



**కల్లూరు ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి:** కల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 24×7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించబడ్డాయని, ఐడి కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్

మిగతా 2 లో...

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ఠ ఏర్పాట్లు

♦ కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్

♦ కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ

మిగతా 2 లో...




## నేడు కల్లూరు మున్సిపల్ తొలి భవిత్యం

♦ మున్సిపాలిటీ పై ఏ పార్టీ జెండా ఎగురుతుందో

♦ గెలుపు గుర్రాలపై జోరు గా సాగుతున్న బెట్టింగులు

**కల్లూరు ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :** నేడు మున్సిపాలిటీ ఎన్నికల లెక్కింపు కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి భవిష్యత్తులో తొలి అంకం మొదలవుతున్న వేళ పుర పోరులో ఏ పార్టీ మున్సిపాలిటీ పై జెండా ఎగరవేస్తుందో అని ప్రజలలో ఉత్కంఠత నెలకొంది. ఈనెల 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 20 వార్డులకు 72 మంది అభ్యర్థులు పురపాలక బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్ పార్టీ 20 అభ్యర్థులు, భారత రాష్ట్ర సమితి పార్టీ 20 అభ్యర్థులు, భారత జనతా పార్టీ 16 జనసేన పార్టీ 3, బీఎస్పీ పార్టీ 3, అభ్యర్థులతో 8 మంది స్వతంత్ర స్వతంత్ర అభ్యర్థులుగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని నేడు పరీక్షించుకోనున్నారు. కల్లూరు మొదటిసారి జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రధాన పార్టీ అభ్యర్థులు తమదంటే తమది గెలుపు అంటూ ధీమాగా ఉన్న స్వతంత్ర అభ్యర్థుల బెడద వారిన వెంటాడుతుంది. పట్టణంలో పందెం రాయుళ్లు అభ్యర్థుల పై

మిగతా 2 లో...

## తొడితల గూడెం ప్రీమియర్ లీగ్ బహుమతుల ప్రధానోత్సవం

♦ ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య.

♦ జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రతిభ చూపించాలి.

♦ ఎమ్మెల్యే కనకయ్య.



**కారేపల్లి, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం తొడితల గూడెం గ్రామ పంచాయితి లో స్థానిక యవత, సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్థాయి తొడితల గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతలు ప్రధానోత్సవ కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిధిగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హజరై విజయం సాధించిన కారేపల్లి ,రన్నర్ గా నిలిచిన తొడితల గూడెం టీమ్స్ కు బహుమతలు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతలో ఆటలు

మిగతా 2 లో...

## నేడు ప్రజా తీర్పు... అధిష్టాన పీఠం ఎవరికి దక్కుతుందో..

♦ నేడు మునిసిపల్ ఎలక్షన్ కౌంటింగ్

♦ అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్



**సత్తుపల్లి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి మున్సిపాలిటీ నోటిఫికేషన్ ప్రారంభమైన నాటి నుంచి, నామినేషన్ ప్రక్రియ కొనసాగించి, ఎలక్షన్ బుధవారంతో ముగిసింది. శుక్రవారం ఎలక్షన్ కౌంటింగ్ ప్రారంభం కాగా, మున్సిపాలిటీలోని 23 వార్డులకు 84 మంది అభ్యర్థులు బరిలో ఉండి, ఎన్నికలు నిర్వహించారు. నేటి కౌంటింగ్ కు అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ మొదలైంది. 23 వార్డులలో 74% యావరేజ్ గా ఓట్లు నమోదు అయ్యాయి. అత్యధిక కాస్ట్లీ ఎన్నికలు

మిగతా 2 లో...

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొడితల గూడెం ప్రీమియర్ లీగ్ బహుమతుల ప్రధానోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)

అనగానే ప్రతి ఒక్కరికి క్రికెటే గుర్తిస్తుంది, మారుమూలపల్లె నుంచి దేశ రాజధాని వరకు ప్రతి ఒక్క యువత క్రికెట్ వైపే మొగ్గు చూపిస్తున్నారు, ఈ క్రికెట్లో గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఎదగాలని ఆయన పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వం కాకుండా సమానత్వం, స్నేహభావానికి ప్రతి కలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్,మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్,ఇల్లందు నాయకులు రామ చంద్రు,స్థానిక గ్రామ పంచాయితి పాలక వర్గం,యవత తదితరులు పాల్గోన్నారు.

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించబడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య కల్లూరు ఎస్సై డి హరిత. కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా తీర్పు ... అధిష్టాన పీఠం ఎవరికి దక్కుతుందో..



(మొదటి పేజీ తరువాయి...)

కావడంతో ఎవరు గెలుస్తారు అనేది ఊహలకు కూడా అందుబాటులో లేదు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్,బిజెపి, నాయకులు ఎవరిదీమాలో వాళ్లు మేము గెలుస్తాం అనే ధోరణిలో ఉన్నారు. ప్రజలు మాత్రం ఓటు నాడి అందకుండా, క్రాస్ ఓటింగ్ తోటి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ఊహలకు ప్రతిఫలం అందుబాటులో లేకపోవడంతో,ప్రతి ఒక్కరు ఉత్కంఠమైన టెన్షన్ ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు జ్యోతి నిలయం స్ట్రాంగ్ రూమ్ ప్రభుత్వ అధికారుల సమక్షంలో ప్రారంభం కానున్నది. మేధావి వర్గం మాత్రం ఎవరికి అయినా తక్కువ మెజారిటీ మాత్రమే ఓట్లు వస్తాయని, కాంగ్రెస్ పానల్ కు గెలిచే అవకాశాలు ఉన్నాయని పట్టణంలో విరివిగా సమాచారం. కాంగ్రెస్ పార్టీకి 15 వార్డులు కైవసం కాగా, బి ఆర్ ఎస్ పార్టీకి 8 వార్డులు వచ్చే అవకాశాలు ఉండి,ద్వితీయ స్థానంలో ఉంటుందని, తృతీయ స్థానంలో బిజెపి పార్టీ ఉండే అవకాశాలు ఉన్నాయని ఆ నోట ఈ నోట అనుకుంటున్నారు. ఏది ఏమైనా శుక్రవారం కౌంటింగ్ ప్రారంభం కావటంతో మధ్యాహ్నం కల్లా పూర్తి రిజల్ట్ తోటి పూర్తవుతుందని అదే రోజు చైర్పర్సన్ డిక్లర్ చేసే అవకాశాలు ఉన్నాయి.

## నేడు కల్లూరు మున్సిపల్ తొలి భవిత్యం

(మొదటి పేజీ తరువాయి...)

జోరుగా పందెంలు కాసుకుంటు కాపీ హోటల్స్ వేదికగా మారాయి. ఓటర్ల పరీక్షలో ప్రధాన పార్టీ అభ్యర్థుల, స్వతంత్ర అభ్యర్థుల బరిలో ఎంతవరకు విజయం సాధిస్తారో తేలాల్చి ఉంది. కల్లూరు మున్సిపాలిటీ పీఠం ఏ పార్టీ కైవసం చేసుకుంటుందో వేచి చూస్తున్న ప్రజలు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 గంటల నుండి ఓట్లు లెక్కింపు అనంతరం ఫలితాలు.

# మౌనమవుతున్న మాతృత్వపు మధుర గీతం



**జోలపాట**

**ఒకప్పుడు ప్రతి ఇంట్లోనూ సాయంత్రం వేళ లేదా మధ్యాహ్నం వేళ వినపడే ఏకైక సంగీతం "జోల పాట".**

**ఉయ్యాల ఊగుతుంటే, ఆ ఊపుకు అనుగుణంగా అమ్మ గొంతు నుండి వచ్చే "జో.. అచ్యుతానంద జోజో ముకుంద" లేదా "లాలి లాలి అనుచు" అనే పదాలు పసిబిడ్డకు పరమౌషధంగా పనిచేసేవి**

**జోలపాట కేవలం పాట కాదు, ఒక అనుబంధం**

జోలపాట అంటే కేవలం శబ్దం కాదు; అది తల్లికి, బిడ్డకు మధ్య ఉండే అదృశ్య వారధి.స్పర్శ మరియు స్వరం: బిడ్డ ఉయ్యాలలో ఉన్నా, అమ్మ పాడుతున్న పాట ఆ బిడ్డకు "నేను నీ పక్కనే ఉన్నాను" అనే భరోసానిస్తుంది.మానసిక ప్రశాంతత: శాస్త్రీయంగా చూస్తే, తల్లి పాడే లాలిపాటలోని లయ బిడ్డ హృదయ స్పందనను క్రమబద్ధం చేస్తుంది. ఆ 'లో.. లో..' అనే నాదం బిడ్డను ఒత్తిడి లేని ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.ఎందుకు కనుమరుగవుతోంది?

నేటి ఆధునిక కాలంలో జోలపాట వినిపించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి.డిజిటల్ జోలలు: ఇప్పుడు అమ్మ పాడటం లేదు, స్మార్ట్‌ఫోన్‌లో యూట్యూబ్ లేదా మ్యూజిక్ యాప్స్ జోలపాటలు పాడుతున్నాయి.యాంత్రికమైన సంగీతం వినిపిస్తోందే తప్ప, అందులో తల్లి గొంతులోని ఆర్ద్రత ఉండటం లేదు.విభక్త కుటుంబాలు ఒకప్పుడు అమ్మమ్మలు,నానమ్మలు కథలు చెబుతూ, పాటలు పాడుతూ పిల్లలను నిద్రపుచ్చేవారు. ఇప్పుడు ఆ ఆత్మీయతకు సమయం లేని పరిస్థితి. ఉరుకుల పరుగుల జీవితం:ఉద్యోగ బాధ్యతలు, పని ఒత్తిడి వల్ల తల్లిదండ్రులు బిడ్డను త్వరగా నిద్రపుచ్చడానికి షార్ట్‌కట్ మార్గాలను వెతుకుతున్నారు.ఆ మాధుర్యం మళ్ళీ వస్తుందా?

మళ్ళీ రావాలంటే మనం స్పృహతో కొన్ని మార్పులు చేసుకోవాలి.స్వరం కలపాలి: పాట రాకపోయినా పర్వాలేదు, కేవలం బిడ్డ తల నిమురుతూ మనం చేసే ఆ చిన్న శబ్దం కూడా వాళ్లకు ఎంతో శక్తినిస్తుంది.సంస్కృతిని కాపాడుకోవడం జోలపాటలు కేవలం నిద్రపుచ్చడానికే కాదు,మన భాషను,సంప్రదాయాన్ని బిడ్డకు తల్లి పాలు పట్టించినట్టుగా పట్టించడానికి ఉపయోగపడతాయి.టెక్నాలజీ ఎన్ని వింతలు చేసినా, ఒక ప్రాణం నిద్రపోవడానికి అమ్మ గుండె చప్పుడు, ఆ నోటి నుంచి వచ్చే 'లాలి' పాటను ఏదీ భర్తీ చేయలేదు. ఆ పాత రోజులు మళ్ళీ రావాలంటే, రేపటి తరం తల్లులు తమ బిడ్డల కోసం గొంతు విప్పాలి. ఆ 'జోల' పాట మళ్ళీ ప్రతి ఇంటా ప్రతిధ్వనించాలి.

**ప్రజా జ్యోతి దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో, అంతోటి శ్రీనివాస్**

## రెండవ డివిజన్లో టిడిపి పార్టీ స్థలం ఆక్రమణ


- పెద్ద ఎత్తున గుమ్మిగూడిన టిడిపి శ్రేణులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరం లోని రెండవ డివిజన్ పాండురంగ పురం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999 సంవత్సరంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం హయాంలో 150 ఎకరాలకు ఇండ్లు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది, అదే క్రమం లో పార్టీ కార్యాలయానికి 85 గజాల స్థలం అప్పటి ఖమ్మం తాసిల్దార్ కేటాయించారు, జిల్లా నాయకులు స్థానిక నాయకులు ఆ స్థలం లో టీడీపీ దిమ్మె కట్టించి జెండా ఎగరవేశారు, అప్పటి నుంచి పార్టీ అధీనంలో ఉన్న స్థలం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొంగ పట్టా సృష్టించి పార్టీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేయాలని ప్రయత్నించగా స్థానికులు వాగ్వాదానికి దిగి టిడిపి పార్టీ కార్యాలయానికి తెలియజేశారు,విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర,గుత్తా సీతయ్య, వాసిరెడ్డి భాస్కరరావు, వనమా వాసు,వడ్డేం విజయ్, హుటా హుటిన కబ్జా కాబడిన స్థలం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసి జెసిబి ద్వారా స్థలాన్ని శుభ్రపరిచి పార్టీ జెండా పాతి స్థలం స్వాధీనపరచుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, పోట్ల నాగేశ్వరావు, మందడపు సుధాకర్, మహిళ నాయకురాలు వేగినాటి ఉమ, తాడిశెట్టి స్వాతి,అనితా,మంగమ్మ, పావని,లావణ్య, ఝాన్సీ,నాయకులు చంద్ర రవి,పెనుగొండ ఉపేందర్,గుండెపిన్నీ నాగేశ్వరరావు, కన్నెటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, కొలికొండ మురళి, చింతనిప్పు నాగేశ్వరరావు, గుడిపూడి నాగేశ్వరరావు, ఎర్నం జేమ్స్,చావా నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ హాస్పిటల్స్ లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు.

- కూసుమంచి లో ప్రైవేట్ హాస్పిటల్స్ ను తనిఖీలు చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు.



**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహించాలని, ప్రభుత్వ అనుమంతులు లేకపోతే అట్టి హాస్పిటల్ పై కఠిన చర్యలు తప్పని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు. డాక్టర్ రామారావు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హాస్పిటల్స్ లో రికార్డులను, ల్యాబ్ ను, హాస్పిటల్స్ పరిసరాలు, నిర్వహణను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రవేట్ హాస్పిటల్స్ నిర్వహించే నిర్వాహకులు తప్పని సరిగా హాస్పిటల్స్ కు ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, ప్రతి ల్యాబ్ కు అనుమతులు పొంది ఉండాలని, ప్రవేట్ హాస్పిటల్ లో ప్రభుత్వా నిబంధనల మేరకు క్వాలిఫై డాక్టర్లు మాత్రమే ప్రజలకు వైద్యం చేయాలని, అలా నిబంధన పాటించని ప్రవేట్ హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఈ.సాయి కుమార్, డాక్టర్ లక్ష్మి లోహిత, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఐదు కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు జీవో



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు జీవో జారీ చేసిన సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం మరియు గోపా సంఘాల ఆధ్వర్యంలో మంత్రివర్యులు తుమ్మల క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం వద్ద తెలంగాణ ప్రభుత్వం గతంలో 29 గుంటల భూమిని గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది.గతంలో కేటాయించిన 29 కుంటల భూమిలో గౌడ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు జీవో జారీ చేశారు.జీవో నెంబర్ ఆర్ టి నంబర్. 14 గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి నిధుల కోసం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి,వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకి, రాష్ట్ర రవాణా, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రెవిన్యూ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం సంబంధించిన నిధుల విడుదల జీవో జారీ కోసం గౌడ సంఘానికి,గోపా సంఘాలకు సహకరించిన మంత్రులకు, రాష్ట్ర నాయకులకు పాలాభిషేకం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, గోపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లకొండ శ్రీనివాస రావు గౌడ్,కార్పొరేటర్ వడ్డె బోయిన నర్సింహా రావు గౌడ్, గూడిద శ్రీనివాస గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్,తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్,కార్పొరేటర్ రుద్గాని ఉపేందర్ గౌడ్,మార్కం లింగయ్య గౌడ్, డాక్టర్ నారగాని రామ్ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, గోపా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రసా బసగా పాత కమలాపురం గ్రామసభ

- వార్డుల వారీగా సమస్యల గుర్తింపు
- కార్యాచరణ ప్రణాళికగా
- అభివృద్ధి పనులు
- గ్రామ సర్పంచ్ బాబు రావు
- మేట్ ను నియమించాలని గ్రామసభలో రగడ





**కారేపల్లి, ఫిబ్రవరి 12,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి హట్కర్ పార్వతి పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ తేజా వత్ బాబురావు అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి సంబంధించి ఇటీవల రూ 1,37,000 నిధులు జమ అయినట్లు తెలిపారు. అందులో 19504 రూపాయలు ట్రాక్టర్ ఈఎంఐ లకు చెల్లించినట్లు తెలిపారు. అయితే కార్యదర్శిగా 18 నెలలు నుండి విధులు నిర్వహిస్తున్నారని గత కార్యదర్శి నుండి రికార్డులు తీసుకున్న కానీ పెండింగ్ బిల్లులకు సంబంధించి సమాచారం ఎలాంటివి ఇవ్వలేదని తెలిపారు.. అనంతరం వార్డు సభ్యుల తమ సమస్యలను తెలుపుతుంటే మినిట్స్ లో గుర్తించారు.కాగా ఉపాధి హామీకి సంబంధించి మేట్ నియామకంపై గ్రామ సభలో రగడ జరిగింది. మేటును నియమించే తీర్మానం చేయాలని పలువురు వార్డు సభ్యులు పట్టుపట్టడంతో సర్పంచ్ వార్డు సభ్యుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఉపాధి హామీ చట్టం మార్గదర్శకాలు పూర్తిగా నెల రోజుల్లో అందుబాటులోకి వస్తాయి అప్పుడే నియామకంపై మాట్లాడాలని సర్పంచి తెలిపారు. పాత కమలాపురం గ్రామంలో రేషన్ షాపు నిర్వహించాలి కానీ డీలరు ఎలాంటి అనుమతి లేకుండా పక్కనున్న తన గ్రామంలో డీలర్ షాపును నిర్వహిస్తున్నారు. ఇక్కడ నుంచి ప్రజలు పక్క గ్రామానికి వెళ్లి రేషన్ తెచ్చుకోవడం చాలా ఇబ్బందువుతుందని గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ స్వాతి పశు వైద్యులు ఉపేందర్, మాజీ రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ పాండ్యా నాయక్, ఈజీఎస్ సిబ్బంది నందరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

- కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు,కార్యకర్తలకు,అభిమానులకు, కాంగ్రెస్ గెలుపు కొరకు శ్రమించిన అన్ని వర్గాల ప్రజలకు, మీడియా పాత్రికేయులకు,హోటోగ్రఫి మిత్రులకు అదేవిధంగా కాంగ్రెస్ గెలుపు కొరకు సహకరించిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా మున్సిపాల్టీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయడంకా మ్రోగించేందుకు జిల్లాలో తిష్టవేసి ప్రత్యేక కార్యాచరణ చేసి,నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార,పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- సీపీఐ మండల కార్యదర్శి పాపిన్నేని సత్యనారాయణ



**కారేపల్లి, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి :** దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలోని డోలమైడ్,బ్యాంకు, ఆటో కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, స్వచ్ఛందంగా సమ్మె చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. ఈ దేశ ప్రజల, కార్మికుల సంక్షేమం కంటే, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక హక్కులు కాల రాయబడతాయి తెలిపారు. వీటిని తిప్పకొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. లేకపోతే కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో AITUC నాయకులు రాయల రామారావు, వీరు నాయక్, సీపీఐ నాయకులు పోతన బోయిన సహదేవ్, పోతన బోయిన రవి, షేక్ జానీ, అజ్మీర బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. కళాశాలలో ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని ప్రజాగాయకుడు, కవి, పాటల రచయిత కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత డా జయరాజ్ అభిప్రాయపడ్డారు.స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు లో జయరాజ్ ప్రసంగిస్తూ ప్లాస్టిక్,ప్లాస్టిక్ వస్తువుల వాడకం ప్రకృతిని హరిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎన్నో జీవరాసులు కాలగర్భంలో కలిసిపోవడానికి ప్లాస్టిక్,హానికారక రసాయనాలతో తయారు చేసిన వస్తువులే కారణమని తెలుపుతూ ప్లాస్టిక్ నివారణకు సదస్సులోని విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు. ప్రకృతి పట్ల పౌరులు సామాజిక స్పృహను కలిగి తమవంతు బాధ్యతగా నిబద్ధతను కలిగి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ పరికరాల ద్వారా రేడియోషన్, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటివి ప్రకృతిని, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినప్పటికి ప్రజలు వారి జీవన శైలిని మార్చుకోనిదే ప్రకృతిని కాపాడలేమని అభిప్రాయపడ్డారు.విజ్ఞాదర్శిని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఒకవైపు గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా బ్యాటరీ వాహనాలను వినియోగిస్తున్నప్పటికీ కృత్రిమ మేధ వల్ల ప్రకృతిలోని వనరులను నష్టపరుస్తున్నామని తెలిపారు.మానవ తప్పిదాలు,వ్యక్తిగత అలవాట్లు కూడా ప్రకృతిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక భాధ్యత కలిగి ఉండాలని కోరారు. అనంతరం ప్రజాగాయకుడు పాగి వెంకన్న నిర్వహించిన ఆటాపాట అలరించి ఆలోచింపజేసాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డి. నాగరుజు, ప్రకృతి ప్రేమికులు, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు ఆర్థికస్వాలంభన సాధించాలి

- మండల పశువైద్యాధికారి డాక్టర్. భునేష్ కుమార్.





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:** పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్. భువనేష్ కుమార్ సూచించారు. మండలం లోని మోటాపురం లో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ శిభిరం ను సర్పంచ్ ఏలూరి రామారావు ప్రారంభించారు. పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. పలు పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్దకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా పాల దిగుబడితో రైతులు ఆర్థికంగా నిలబడాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు సంతత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మురళీ, గోపాలమిత్రలు వి.నరేష్, నాగరాజు, తాజ్పాషా, పాండురంగయ్య, రవి, రైతులు చావా జగన్, ఏలూరి మురళీ, బాగం' నరసింహారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన లకావత్ గిరిబాబు



**కారేపల్లి, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలకేంద్రం రజక కాలానీకి చెందిన జూపల్లి లాలయ్య (42) ఇటీవల ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా దగ్గర అకస్మాత్తుగా విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు గురువారం లాలయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి మరణం చాలా బాధాకరము, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జూపల్లి కృష్ణ, జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ డి ఎం గురిజాల లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి ఫిబ్రవరి12 (ప్రజా జ్యోతి):**మహాశివరాత్రి సందర్భంగా నీలాద్రిశ్వరుని ఆలయానికి సత్తుపల్లి నుండి ఆదివారం 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి నుండి పెద్దలకు రూ..50 రూపాయలు పిల్లలకు రూ.30 రూపాయలు చార్జీగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వి ఎం బంజర నుండి కూడా నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడిపే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీటితోపాటు సత్తుపల్లి నుండి అన్నపురెడ్డిపల్లి శివాలయానికి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 15 ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. భక్తుల రద్దీను బట్టి మరికొన్ని అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. భక్తులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పుర పోరు ముగిసింది

- వైరా పీఠం చేతికొస్తుందా.. చెయ్యి జారుతుందా..
- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్..





**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:** పురపాలక ఎన్నికల పోరు ముగిసింది. పోటీ చేసిన అభ్యర్థులు తమకి ఫలితాలు అనుకూలంగా వస్తాయో లేదో అని టెన్షన్ టెన్షన్ గా ఉన్నారు. వైరా మున్స పాలిటీ పరిధిలోని 20 వార్డులలో బుధవారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. వైరా ఏసిపి సారంగపాణి నేతృత్వంలో సిఐ వెంకట ప్రసాద్, ఎస్సై రామారావు భారీగా పోలీస్ సిబ్బందితో భద్రత చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో పోలీస్ శాఖ ఊపిరి పిలుచుకుంది. వైరా పుర పోర్ లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయగా బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐతో పొత్తు పెట్టుకుని కూటమిగా బరిలోకి దిగింది. కాంగ్రెస్, కూటమి అభ్యర్థులు నువ్వా, నేనా అన్నట్టు వారం రోజులు ప్రచారం సాగించారు. డబ్బు రాజకీయాలు కావడంతో ఓటుకు ఐదువేలు, పదివేల వరకు రేటు పెరిగింది. వైరాలో 30 కోట్లు ఖర్చు చేసినట్టు రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. వామపక్ష పార్టీలు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా సిపిఐ, సీపీఎం కూడా పోటాపోటీగా డబ్బులు పంచటం విశేషం. సిపిఐ వైరా కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావుకి ఐదవ వార్డ్ లో పోటీ చేయమని పార్టీ చెప్పి, పార్టీ బిఫాం ఇచ్చింది. తర్వాత పార్టీ ఇరమించుకోమని చెప్పటంతో, రాఘవరావు పార్టీకి ఎదురు తిరిగాడు. కాంగ్రెస్, తెలుగుదేశం మద్దతుతో ఆయన బరిలో నిలవడంతో ఐదో వార్డులో బిఆర్ఎస్ చైర్పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూపరానికి ఇబ్బంది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాగం వేమంతరావు, పార్టీ నాయకులతో కలిసి, ఐదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థికి ప్రచారం చేశారు. అవార్డులో కంకి కొడవలి గుర్తు పైన ఆ పార్టీ నాయకుడు పోటీలో ఉండగా కారు గుర్తుకు ఓట్లు వేయమని చెప్పటం కొసమెరుపు. అభ్యర్థులు బహిరంగంగా ఇంటింటికి తిరిగి డబ్బులు పంచటం ప్రజల్లో ఆనందం వెల్లువెత్తింది. ఓటుకు ఐదు నుంచి పది వేల చొప్పున ఇస్తుండటంతో ఇదే ఆధునిగా ఓటర్లు విరుపక్షాల దగ్గర దండుకున్నారు. ఓట్లు పుణ్యాన ఒక్కో ఇంటికి 50 వేలు పైన ఆదాయం వచ్చింది. వైరా ఎన్నికల్లోనే 2026 ఎన్నికలు అత్యంత ఖరీదు ఎన్నికలుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అధికంగా ఖర్చు చేసిందని వినికిడి. ఆ పార్టీకి మున్సిపల్ చైర్ పర్సన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్టుగా ప్రజల్లో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు చైర్పర్సన్ రేసులో ఉన్నారు. రాష్ట్ర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ సతీమణి ఉమాదేవి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ చంద్రకళ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య కోడలు రాజ్యలక్ష్మి చైర్మన్ రేస్ లో ఉన్నారు. మొదటి నుండి బిఆర్ఎస్ చైర్పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి సంగతి తెలిసిందే. నేటి ఎన్నికలు విలువలకు తిలోదకాలు ఇచ్చి, ధనమే ధ్యేయంగా సాగాయి.

# సీఐటీయూ ఆధ్వర్యంలో గళమెత్తిన ఉద్యోగులు,కార్మికులు

- వేంసూరు నుండి మర్లపాడు వరకు ప్రదర్శన
- మండలంలో దేశవ్యాప్త సమ్మె సక్సెస్
- నల్ల చట్టాల రద్దే సమ్మె ఉద్దేశ్యం:చలమాల విఠల్ రావు (సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)
- ఇది ఆరంభమే అంతం కాదు:మల్లూరు చంద్ర శేఖర్ (సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)







**వేంసూరు ఫిబ్రవరి 12ప్రజాజ్యోతి :** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా ఉద్యోగులు,హమాలీ,బిల్డింగ్,గ్రామపంచాయతీ కార్మికులు గురువారం మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ గళమెత్తారు.వేంసూరు లోని ఎర్ర రామయ్య భవనం నుండి మర్లపాడు గ్రామ వ్యాపార కూడలి వరకు మండుటెండను సైతం లెక్కచేయకుండా లేబర్ కోడ్లు,విద్యుత్ సంస్కరణలు,విత్తన చట్ట సంస్కరణలు రద్దు చేయాలని,మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి,సీఐటీయూ జిందాబాద్ అని నినదిస్తూ భారీ ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కో కన్వీనర్ వరకా సుశీల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మోదీ సర్కారు తెచ్చిన కార్మిక, కర్షక,కూలీల వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని ఉద్దేశ్యంతో అఖిలభారత కార్మిక సంఘాలు,ఉద్యోగ ఫెడరేషన్ లు,కర్షక,వ్యవసాయ కార్మిక సంఘాలు గురువారం దేశ వ్యాప్తంగా సమ్మెను తలపెట్టాయన్నారు.సకల జనులకు ద్రోహం చేసి కార్పొరేట్లకు దోచి పెట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని,ప్రజల మధ్య మతం,కులం పేరుతో వైషమ్యాలు సృష్టిస్తూ ప్రజా ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని దుయ్యబట్టారు.అనంతరం పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ గురువారం దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మె మోదీ ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు వ్యతిరేకంగా,దేశ రక్షణకు కంకణం కట్టుకున్న పోరాటాలకు ఆరంభం మాత్రమేనని అంతం కాదని స్పష్టం చేశారు.నల్ల చట్టాలు రద్దు చేసే వరకు,అసంఘటిత కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేసే వరకు, అంగన్వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన పథకం, ఐకెపి, 104,108,గ్రామ పంచాయతీ తదితర శాశ్వత కాలం పనులలో పని చేసే ఉద్యోగులకు,కార్మికులకు,జర్నలిస్టులకు కనీస వేతనాలు,పి.ఎఫ్,ఈఎస్ఐ,వారసత్వ ఉద్యోగ అవకాశాలు, పెన్షన్,రిటైర్మెం ట్ బెనిఫిట్స్ ఇచ్చే వరకు దశల వారీగా పోరాటాలు జరుగుతాయని,సుమారు 60 రోజుల ఏక కాలం సమ్మె కూడా దేశవ్యాప్తంగా నిర్వహించే దానికి సీఐటీయూ అఖిల భారత నాయకత్వం యోచిస్తుందని కార్మిక వర్గం సిద్ధంగా వుండాలని తెలిపారు.లేబర్ కోడ్లు రద్దు చేసి పాత కార్మిక చట్టాలను యధాతథంగా అమలు చేస్తేనే దేశంలో శ్రామికవర్గంతో కూడిన అభివృద్ధి జరుగుతుందని,దేశ జిడిపి పెరుగుదలకు దోహదం జరుగుతుందని మల్లూరు తెలిపారు.అనంతరం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి అర్వపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతాంగాన్ని దోచుకోవడానికి విత్తన సవరణ చట్టం తెచ్చిన మోడీ ప్రభుత్వం అన్నదాతల ఆగ్రహానికి గురి గాక తప్పదని తెలిపారు.ప్రజా నాట్యమండలి నాయకులు కండె సత్యం మోదీ సర్కారు ప్ర జా వ్యతిరేక విధానాలపై పాట పాడా రు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోరంపూడి వెంకటేశ్వరరావు,అంగన్వాడీ యూనియన్ మండ ల అధ్యక్షురాలు జీవమ్మ, పుష్ప, శాంతామణి, లక్ష్మి,పద్మజ, పద్మ,రత్నకుమారి, లలిత, కళావతి,ఎలిజబెత్,స్వర్ణ,ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుస్వాతి, అ రుణ , పుల్ల మ్మ, చిన్నమ్మాయి, రాజేశ్ వ్రి, ప ద్మ, హ మాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు,సత్యం,పూరేటి సుగుణరావు,ఆగర్ల సంఘం నాయకులు తుంగా శేషయ్య,గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు సుధాకర్,భాస్కర్ లతో పాటు మూడొందల మంది పాల్గొన్నారు.

## సీఎం కప్ లో మండల క్రీడాకారులు సత్తా

- కబడ్డీ జట్టులో రాష్ట్ర స్థాయి జట్టు కు ఎంపికైన ఐదుగురు.
- రాష్ట్రంలో మండల ప్రతిభ ను చాటాలి...
- ఎంపీడీఓ యర్రయ్య.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:**రాష్ట్ర స్థాయి లో నేలకొండపల్లి మండల సత్తాను చాటాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి.... రాష్ట్ర జట్టు కు ఎంపికైన ఐదుగురు కు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. క్రీడాకారులు తీసుకొచ్చిన షీల్డ్స్ ను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....సీఎం కప్ లో మండలం, డివిజన్, జిల్లా లో నేలకొండపల్లి ప్రతిభ ను పెంచిన యువత కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నెల' 23,24 తేదిలలో నారాయణఖేడ్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు : ఎంపికైన ప్రవీణ్, గోపికృష్ణ. అజయ్. గోపి. వినయ్ లు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయి కప్ ను కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయి కప్ ను "మండలం కు తీసుకరావాలని సూచించారు. క్రీడాకారుల కు సూచనలు చేసి, విజయం సాధించేందుకు సహకరించిన పీడీ, పీఈటీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల పంచాయతీ అధికారి సి,హెచ్.శివ, పీడీ, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కల్లూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:**కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు పేర్కొన్నారు. దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో కల్లూరు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు సభలు సమావేశాలు ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం వీబీ–జీ రామ్ జీ పథకం ద్వారా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక కోడులు అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు గురువారం పోరుబాట నిర్వహించామని. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు వ్యవసాయ రంగానికి హాని కలిగించేందుకు తీసుకొచ్చే విధానాలను చట్టాలను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వాటి రద్దుకు సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. ఏకపక్ష నిర్ణయాలతో సర్కారు దూకుడుని అడ్డుకుంటామని వేము రాంబాబు అన్నారు. పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ,ప్రతి నెల 26,000 వేతనాలు అందించాలని, కెనరా బ్యాంకు కేంద్ర సహకార బ్యాంకు వద్ద వారి ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బందికి మద్దతుగా సమ్మె లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వి వో లు, పంచాయతీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, పాఠశాల స్వీపర్లు, మండల నాయకులు దామల దయాకర్ రావు, రాజశేఖర్, మల్లేష్, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



# నాళం సతీష్ ఆధ్వర్యంలో రాజశ్యామల యాగంలో మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాళం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల యాగం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని ఆశీస్సులు అందుకున్నారు.పూజల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ పునకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మార్కెట్ డైరెక్టర్ తల్లాడ రమేష్, డివిజన్ అధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు.ధ్వజస్తంభం 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నాళం సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు షేక్ జాని మియా,లింగు స్వామి,నాగ రాజు,గణేశ్,ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ గా డాక్టర్ సురేష్ నారాయణ



**సత్తుపల్లి ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ గా డాక్టర్ సురేష్ నారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ నారాయణ మాట్లాడుతూ పలు ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం... రాగి వైరు చోరీ..!



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని గువ్వలగూడెంలో దుండగులు బరితెగించారు. గ్రామ తాగునీటి సరఫరా మోటార్లకు విద్యుత్ అందించే ట్రాన్స్ఫార్మర్ను బుధవారం ధ్వంసం చేసి, 30 కిలోల రాగి వైరు ను ఎత్తుకెళ్లారు. 3.రోజుల క్రితమే పొలాల వద్ద ఇలాంటి చోరీ జరగడంతో రైతు లు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు పోలీసులు నిఘా పెంచాలని కోరుతున్నారు.

## బ్యాంకు లావాదేవీల పై అవగాహన ఉండాలి

- **డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ మల్లెల స్రవంతి**



**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు ఆవరణ లో గురువారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశానుసారం వీక్ 2026 లో భాగంగా డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మల్లెల స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఖాతాధారుడు బ్యాంక్ ఖాతా యొక్క కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని డిసిసిబి మేనేజర్ మల్లెల స్రవంతి తెలిపారు. అలాగే రైతులు, అకౌంటు కలిగి ఉన్నవారు ఆధార్ కార్డ్,పాన్ కార్డ్,భూమి పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ తీసుకుని బ్యాంక్, సొసైటీలలో కేవైసీ అప్డేట్ చేసుకోగలరని ఆమె అన్నారు.శాంతి భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు బ్యాంకులో అందుబాటులో ఉన్న పథకాలపై ఆమె వివరించారు.సూపర్వైజర్ ఉపేంద్రయ్య మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతాదారులు సైబర్ మోసాల కు గురికాకూడదని, ఫోన్ కు వచ్చే మెసేజ్ లు ఓపెన్ చేయకూడదన్నారు. అసిస్టెంట్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే బ్యాంకుకు వచ్చి సంప్రదించాలని ఆయన అన్నారు. అలాగే డీసీసీబీ బ్యాంక్ నుండి పంట, మార్ట్ గేజ్, ట్రాక్టర్, హార్వెస్టర్, డైరీ ఫామ్ రుణాలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డీసీసీబి మేనేజర్ మల్లెల స్రవంతి, ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్రయ్య, అసిస్టెంట్ మేనేజర్ సందీప్, స్టాఫ్ అసిస్టెంట్ ప్రశాంతి, చేగొమ్మ సొసైటీ సీఈవో రామకృష్ణయ్య, ముత్తారం సీఈఓ రంగారావు, కల్లూరిగూడెం ఇన్చార్జి సీఈవో చంద్రశేఖర్, జక్కేపల్లి ఇన్చార్జి సీఈఓ వేణుగోపాలక్రిష్ణ, బ్యాక్ సిబ్బంది, మెసెంజర్ చట్టు నారాయణ ఖాతాధారులు, తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది

- **కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు తథ్యం**
- **కాంగ్రెస్ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు**



**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని,22 వార్డుల్లో కాంగ్రెస్ గాలి వీచిందని, కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ స్థానానికి గెలవబోతున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు ఇల్లందలపాడు కాంగ్రెస్, టిడిపి నేతలు, కార్యకర్తలకు,వార్డు ఇన్చార్జిలకు ఆయన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వైపు ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా ఆలోచన చేయటంతో హస్తం గుర్తుకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు.రేపు జరగబోయే ఓట్ల లెక్కింపులో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడవుతుందని,మధిర అభివృద్ధిలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించబోతోందని ఆయన స్పష్టం చేశారు.

## సింగరేణిలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం



**సత్తుపల్లి ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ రంగ పరిశ్రమల విధ్వంసం చేసి కార్మిక జీవితాలతో చలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వం కుట్రలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు అయినా సత్తుపల్లి ఏరియా సింగరేణి కార్మికులకు సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.దేశ ఆర్థిక స్థిరత్వానికి అభివృద్ధికి దశాబ్దాలుగా దోహదపడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అతి తక్కువ ధరకు విదేశీ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ పెట్టుబడిదారులు అయిన బడా కంపెనీలకు అమ్ముతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను విచ్ఛిన్నం చేసేలా మోడీ సర్కారు గత కార్మిక 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి,కార్మిక రంగానికి తీవ్ర నష్టం చేకూర్చే మోడీ సర్కారు చర్యలను తీవ్రంగా ప్రతిగటించాలని,ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.సత్తుపల్లి ఏరియా లో గల జేవిఆర్ ఓపెన్ కాస్ట్ కిష్టారం ఓపెన్ కాస్ట్ జె వి ఆర్ సి హెచ్ పి లలో నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక లోకానికి జరుగు నష్టాన్ని కార్మికులే స్వచ్ఛందంగా అర్థం చేసుకొని, గురువారం జరిగిన సమ్మెను జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ తరపున బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్,సూర్య ప్రకాష్ భరణి,ఐ ఎన్ టి యు సి తరపున వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, క్రాంతి కుమార్ నాగ ప్రకాష్ రామారావు నగేష్ బాలాజీ టీబీజీకేఎస్ నుంచి చంద్రశేఖర్ పి పి రాజు హెచ్ఎంఎస్ నుంచి ఆంజనేయులు ఖాన్ ,ట్రేడింగ్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐజిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ పి ఎస్ యు డబ్ల్యూ యూ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య, నాయకులు, వెంకటేష్ సిఐటియు బ్రాంచ్ నాయకులు సంపత్ కార్తీక్ ప్రకాష్ ఐఎఫ్టియు సిఐటియు, టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు పాల్గొ న్నారు. ముఖ్య నాయకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

## మహాశివరాత్రికి మధిర నుండి దాములూరు కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు

- **మదర్ డిపో మేనేజర్ ఆర్ రామయ్య**



**మధిర ప్రజా జ్యోతి** మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన మధిర నుండి దాములూరు – కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ(ఆదివారం )తెల్లవారుజామున ఉదయం 3:00 గంటల నుండి మధిర బస్టాండ్ నుంచి అందుబాటులో ఉన్నాయని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా దాములూరు –కూడలి నుంచి మధురకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.భక్తులు రద్దీని అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## ప్రతి విద్యార్థి చదవాలి

- **జెడ్పీ సీఈవో దీక్ష రైనా**





**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:** ఈసీఆర్ ( ఎవ్రీ చైల్డ్ రీడ్ )పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి చదివేలా చూడాలని జెడ్పీ సీఈవో దీక్ష రైనా కోరారు. గురువారం కూసుమంచి మండలంలోని జీళ్లచెర్వు, చేగొమ్మ పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత చేగొమ్మ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఈసీఆర్ పై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులు పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సలహాలు, సూచనలు చేశారు. పాఠశాలలను పర్యవేక్షించాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం జీళ్ల చెర్వు పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో రాయల వీరస్వామి, ఎంపీడీవో జశ్వంత్ కుమార్, ఎంపీవో రాజారం, సీఆర్పీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, దుబ్బారి మైసయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.